# గుంతకల్‌లో మోదీ పాలనపై ఇంటింటి ప్రచారం



డైలీ రిపోర్ట్, జూన్ 27( గుంతకల్);

గుంతకల్ పట్టణం 17వ వార్డు, 81వ పోలింగ్ బూత్ పరిధిలో ప్రధాని నరేంద్ర మోదీ 11 ఏళ్ల పాలనలో దేశంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలపై భారతీయ జనతా పార్టీ ప్రచారం చేపట్టింది.బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మరియు FCI AP డైరెక్టర్ వన గొంది విజయలక్ష్మి నేతృత్వంలో కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. మోదీ ప్రభుత్వ విధానాలను ప్రజలకు వివరిస్తూ, మోదీ నాయకత్వంలో దేశానికి జరిగిన అభివృద్ధిపై అవగాహన కల్పించారు. ఇంటింటా ప్రజలు మోదీకి ధన్యవాదాలు తెలుపుతూ, కేంద్ర ప్రభుత్వంపై మద్దతు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుర్రం సూర్యనారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీనివాసులు, పట్టణ ఉపాధ్యక్షురాలు లక్ష్మి, నాయకురాలు సరిత పాల్గొన్నారు.



